మహాత్ముల ఆశయాలు శిరోధార్యం

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ఘనంగా గాంధీ, లాల్ బహుదూర్‌శాస్త్రి జయంతి

విశాలాంధ్ర-విజయనగరం: జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు మనందరికీ శిరోధార్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని మహాత్ముని విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు జాతికి చేసిన సేవలను శ్లాఘించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పూలమాలలతో నివాళులర్పించారు.

తెలంగాణ డీఎస్సీలో సత్తా చాటిన బాడాం విద్యార్థిని

స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ (హిందీ) పండిట్ ప్రథమస్థానంలో నిలిచిన రెడ్డి మహాలక్ష్మి

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం కొండ లావేరు పంచాయతీ మధురా గ్రామం అయిన బాడాంకు చెందిన యువతి తెలంగాణ డీఎస్సీ ఫలితాల్లో రెండు కేటగిరీల్లో మొదట ర్యాంకు సాధించి సత్తా చాటింది. రెడ్డి మహాలక్ష్మి తండ్రి రెడ్డి సత్యనారాయణ బ్రతుకుతెరువు కొరకు విశాఖపట్నం పోతుల మల్లయ్యపాలెంలో నివాసంఉంటూ ఎన్నో కష్టనష్టాలు అనుభవిస్తూ ముగ్గురు ఆడపిల్లలను చదివిస్తూ చిన్న పాప మహాలక్ష్మిని లాంగ్వేజ్ హిందీ పండిట్ కోర్సు లో 2022-2023లో ఎంఏ హిందీ పూర్తి చేయించారు. మొదటిసారి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జిల్లాలో నాన్ లోకల్ కోటాలో దరఖాస్తు చేయటం జరిగింది.సోమవారం విడుదల చేసిన తెలంగాణ డీఎస్సీ ఫలితాలలో లాంగ్వేజ్ హిందీ పండిట్ (79.97), స్కూల్ అసిస్టెంట్ హిందీలో(79.97) మార్కులు సాధించి హైదరాబాద్ జిల్లా పరిధిలో ప్రథమ ర్యాంకులు దక్కించుకున్నారు. మహాలక్ష్మిని గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

అక్రమంగా తరలిస్తున్న 242 మద్యం బాటిల్ పోలీసులు పట్టివేత

విశాలాంధ్ర-బొబ్బిలి: అక్రమంగా మద్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై ఆర్. రమేష్ వారి సిబ్బందితో గొల్లపల్లి దాడి తల్లి గుడి వద్దకు వెళ్ళగా మోటార్ సైకిల్ పై రెండు ప్లాస్టిక్ సంచుల్లో 37 వేల రెండు వందల రూపాయలు, విలువగల 242 మద్యం సీసాలు లును పట్టణంకు దిబ్బ వీదికి చెందిన వేగి సూరిబాబు మద్యం బాటిల్ ను తరలిస్తూండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి మద్యం బాటిల్లను మోటార్ సైకిల్ ను మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేసి, సదరు వ్యక్తిపై కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు పోలీసులు తెలిపారు.

రాష్ట్రస్థాయి కరాటేపోటీలకు జామి విద్యార్థిని

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలోని అనంత్‌పూర్‌లో త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు జామికి చెందిన విద్యార్థిని కె.వై. తేజస్వి ఎంపికయింది. అందులో భాగంగా ఈనెల1న విజయనగరంలోని రాజీవ్‌గాంధీ స్టేడియంలో ఎస్ఎఫ్‌జి కార్యదర్శి కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగిన అండర్-17 విభాగం పోటీలలో తేజస్వి ఎంపకై రాస్రష్ట స్థాయి పోటీలకు అర్హత సాదించినట్లు జిల్లా కరాటే అసోషియేషన్ అధ్యక్షుడు ఎ.లక్ష్మణరావు, కార్యదర్శి బి.వి.అప్పారావులు తెలిపారు. ప్రస్తుతం తేజస్వి ఎస్‌ఓట మండలంలోని సీతంపేట వద్దనున్న హెూలీ స్పిరిట్ స్కూల్‌లో 9వతరగతి చదువుతోంది. తేజస్వి ఎంపిక పట్ల కోచ్ కె. వంశీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రాణించాలని కోరారు.

విజయనగరంలో జరిగే మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-భోగాపురం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాల వేడుకలను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ సదాశివరావు అన్నారు. సన్నాహక సమావేశాల్లో భాగంగా మహారాజు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరంలోని పూల్ బాగ్ కాలనీలో జె కన్వెన్షన్ సెంటర్లో ఈనెల 6, 7, 8 తేదీలలో జరిగే 20వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహా సభలు జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ కొల్లు సత్యం, ఏపీ టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ కుమార్, మండల అధ్యక్షులు హరిబాబు, గౌరవ అధ్యక్షులు మీ పార్వతీశ్వరరావు, కార్యదర్శి వేలంగిని రాజు, ఉపాధ్యక్షులు వివిఎస్ ప్రసాద్, మహరాజుపేట, రావాడ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిరిపుత్రుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యం

పి.ఎం. జనజాతీయ గ్రామ్ ఉన్నత్ అభియాన్ పోస్టర్లు ఆవిష్కరణలో కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: వచ్చే ఐదేళ్ల కాలంలో గిరిజనుల సామాజిక ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జనజాతీయ గ్రామ ఉన్నత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశంలోని 549 జిల్లాల్లో గిరిజనులు అధికంగా నివసించే 2,740 బ్లాకుల్లో అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేయడం, గిరిపుత్రులకు ఆర్థిక సాధికారత కల్పించండం, అందరికీ నాణ్యమైన విద్యావకాశాలను కల్పించడం, ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు, గౌరవప్రదమైన వృద్ధ్యాప్య జీవనాన్ని కల్పించే దిశగా చర్యలు చేపడుతుందన్నారు. 17 ప్రభుత్వ శాఖల ద్వారా 25 రకాల కార్యక్రమాలను ఐదేళ్ల కాలంలో అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జెసి సేతుమాధవన్ తో కలసి ఆవిష్కరించారు. విజయనగరం జిల్లాలో బొబ్బిలి మండలం సిహెచ్.బొడ్డవలస పంచాయతీ నిమ్మలపాడు, మెరకముడిదాం మండలం కొండలవేరు, మెంటాడ మండలం కొండలింగాలవలస, లోతుగెడ్డ, బొండపల్లి మండలం వెదురువాడ, గంట్యాడ మండలం దిగువకొండపర్తి, ఎస్.కోట మండలం దారపర్తి, మూలబొడ్డవర, వేపాడ మండలం కొండగంగుపూడి తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, జిల్లా గిరిజన సంక్షేమాధికారి బి.రామానందం పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును అమ్మేదెవరు... కొనేదెవరు...

సంఘీభావం తెలిపిన ఆప్, ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మేది ఎవరు.. కొనేదెవరని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సీర రమేష్, జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ పైల రమేష్ రాజు, షిణగం శివాజీ,ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి,ఆప్ నాయకులు నయీమ్,న్యాయవాదులు గుణాన రాంబాబు,భాస్కర్ ప్రశ్నించారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం విశాఖ నగరంలో ఉత్త రాంధ్ర ప్రజా సంస్థల కన్వీనర్ వివి రమణమూర్తి ఆధ్వ ర్యంలో చేపట్టిన శాంతియుత ర్యాలీకి ఆప్, ప్రజా సంఘాలు సంఘీభావం తెలియజేశాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం సాధన కోసం 32 మంది ప్రాణాలు అర్పించిన తర్వాత సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మూకుమ్మ డిగా అమ్మేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. లాభాల బాటలో నడిచే ఉక్కు కర్మాగారాన్ని కావాలని నష్టాలు బాట పట్టించి కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అధికారంలోకి రాకముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణపై మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సంకల్ప బలంతో విశాఖ ఉక్కును ప్రైవేటీకరించకుండా ఉత్తరాంధ్ర ప్రజలంతా సమిష్టిగా పోరాడుదామంటూ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

జాతిపిత ఆశయాలు భావితరాలకు అనుసరణీయం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ న్యూస్: రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో పెకలించి భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతిపితగా కొనియాడబడుతున్నారని విజయనగరం నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. ఈరోజు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కార్యాలయ సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీచేసిన అమోఘమైన సేవలను శ్లాఘించారు. నగర మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ అహింసా మార్గంతో చేసిన పోరాటం ఫలితమే మనకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణార్పణ ఫలితంగా నేడు త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందని అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి ఎంతో నిరాడంబరమైన నిజాయితీ గల నేతగా దేశం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తని కొనియాడారు.

మహాత్ముని సేవలు ఆదర్శనీయం : ఎమ్మెల్యే కళా

విశాలాంధ్ర-చీపురుపల్లి: దేశానికి స్వాతంత్ర్యం రావడానికి గాంధీజీ నిస్వార్థంగా సేవలందించారని చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకటరావు అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా తమ నివాస కార్యాలయంలో గాంధీ మహాత్ముని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళావెంకటరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ అహింస వాదంతో ముందుకు వెళ్లి మనకు స్వాతంత్రాన్ని సాధించారని అన్నారు. బ్రిటిష్ వారు ఎన్ని ఇబ్బందులు పెట్టిన అహింసా సిద్ధాంతంతోనే ముందుకు వెళ్లారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, రెడ్డి గోవిందనాయుడు, బలగం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.. అలాగే చీపురుపల్లి గాంధీభవన్ జంక్షన్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి చీపురుపల్లి మండల టీడీపీ ప్రెసిడెంట్ రౌతు కామ నాయుడు ఆరతిసాహూ కలిశెట్టి సత్యనారాయణ, గవిడి నాగరాజు, దన్నాన రామ చంద్రుడు తదితరులు ఓలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండల తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

కలెక్టర్ డా. అంబేద్కర్, ఎమ్మెల్యే అదితి



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్/రూరల్: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు అనుసరణీయమని కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్థానిక శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. బుదవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వద్దనున్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ చూపిన అహింసామార్గంతో పాటు స్వచ్ఛతా హి సేవ మార్గాన్ని కూడా అనుసరించాలని అన్నారు. ఈ సందర్భంగా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య నేతృత్వంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య సేవకులను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తద్వారా భారతదేశం ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా ఆనాడు మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రస్తుతం స్వర్ణ గ్రామ సభలను నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా గాంధీ మహాత్ముని ఇచ్చిన స్వచ్ఛత నినాదాన్ని రుజువు చేసిన వారమవుతామని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద చెరువు ప్రాంతంలో తుప్పలను మొక్కలను శుభ్రపరిచి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం విశేషతను వెల్లడి చేశారు.స్వచ్ఛత హి సేవ ముగింపు కార్యక్రమాన్ని ద్వారపూడి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానం చేశారు. జాతిపిత ఆలోచనలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని 15 రోజులపాటు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిశుభ్రతతోపాటు, గ్రామాల పరిశుభ్రతకు పాటుపడాలని కలెక్టర్ కోరారు. జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రాజా, జిల్లా పరిషత్ సిఈఓ బివి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, ఎంపిడిఓ చంద్రకళ, ఉప సర్పంచ్ మెన్ను శ్రీనివాసరావు మాట్లాడారు. స్వచ్ఛత హి సేవ ప్రాధాన్యతను, నిర్వహించిన కార్యక్రమాలను, పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. గ్రామ పారిశుధ్య కార్మికులు ఆల్తి ఎర్రయ్య, కోరాడ కృష్ణ, బోను లక్ష్మణలను సన్మానించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ప్రత్యేక అధికారి అరుణకుమారి, తాసిల్దార్ కూర్మనాధరావు, గ్రామ సర్పంచ్ వై.ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణ కేంద్రంలో బాపూజీ సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అనంతరం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. సత్యాగ్రహమే ఆయుధంగా ఆహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ వబ్బిన సత్యనారాయణ,ఎస్.కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, ఇందుకూరి శ్రీనురాజు,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్,ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, జడ్పిటీసి అభ్యర్థి బిశెట్టి అరుణ, జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు(సాయిరాం), మాజీ ఎంపీటీసీ పద్మ,గనివాడ లక్ష్మి,బోనం జ్యోతి,వార్డు మెంబర్ పెదగాడ రాజు,అయ్యప్ప శేఖర్,భద్రం, గూడుపు బ్రహ్మాజీ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యానుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గంట్యాడ: అక్రమ సంబంధం గురించి కుటుంబ సభ్యులు నిలదీయడంతో మనస్థాపం చెంది జగ్గాపురం గ్రామానికి చెందిన మోయిదా అప్పలనాయుడు సన్నాఫ్ రామారావు వయసు 42 సంవత్సరాలు ఇంట్లో స్లాబ్ హుక్ చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది అతని భార్య పద్మా ఫిర్యాదు మేరకు గంట్యాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహాత్మునికి ఘన నివాళి

విశాలాంధ్ర-విజయనగరం: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో. గాంధీ చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీ మజ్జి శ్రీనివాస్ రావు (చిన్న శ్రీను)గమ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఈవో బి.వి సత్యనారాయణ జిల్లా పరిషత్ వివిధ విభాగాల్లో చేస్తున్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-బొబ్బిలి : స్వాతంత్ర్య సమర యోధుడు జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి పురస్కరించుకొని బుధవారం బొబ్బిలి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జాతిపిత దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రపంచానికి అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు,స్వాతంత్ర్య సమరయోధుడు అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడగంజి రమేష్ నాయుడు,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం/విజయనగరం అర్బన్ : జాతి పిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డా.అవనాపు భావన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం విజయనగరం లోని బాలాజినగర్ లో జనసేన పార్టీ కార్యాలయంలో ముందుగా అవనాపు విక్రమ్, అవనాపు భావన, గురాన అయ్యలు, కాళ్ళ గౌరి శంకర్ మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అవనాపు విక్రమ్, డా.అవనాపు భావన, గురాన అయ్యలు, కాళ్ల గౌరిశంకర్ లు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్మాగాంధీ కీలక పాత్ర పోషించారన్నారు. అహింస అనే గొప్ప ఆయుధంతో ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగల్చిన గొప్ప యోధుడని కొనియాడారు. దేశ ప్రధానిగా పనిచేసినప్పటికీ సొంత ఇల్లు కూడా లేని నిస్వార్ధ రాజకీయ ప్రముఖుడని మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ఔనత్యాన్ని కొనియాడారు. గాంధీజీ, శాస్త్రీ జీ లు దేశం కోసం, ప్రజల కోసం, ఆశయాల కోసం జీవించారని, వారి ఆశయాలను నేటి తరం ఆకలింపు చేసుకుని ముందుకు సాగిన నాడు ప్రపంచ దేశాల్లో భారత దేశం మొదటి స్థానంలో నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు, వీరమహిళలు, అవనాపు అభిమానులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్స్ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు ఇల్లాపు కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం కన్యాకాపరమేశ్వరి ఆలయం దగ్గర ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం శాంతి, అహింసలను ఆయుధాలుగా మలుచుకొని బ్రిటిష్ వారితో పోరాడి విశ్వ విఖ్యాతి గాంచిన ప్రజా నాయకులు అయ్యారని అన్నారు. కార్యక్రమంలో ట్రెజరరీ టి పవన్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రయ్య, సూరినాయుడు, ఈసి మెంబెర్ లు, ఎల్ ఐ సి ఏజెంట్ లు పాల్గొన్నారు.

అహింసా వాది మహాత్మాగాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: అహింస వాది, సత్యాగ్రహాల ఆయు ధంగా చేసుకొని పోరాటం సాగించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గ వైసీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు ఘన నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ జయం సందర్భంగా బుధవారం చీపురుపల్లి గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం బెల్లాన వంశీ మీసాల వరహాల నాయుడు, వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వెంకట్ నరసమ్మ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయుడు కి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, పంచాయతీ కార్యాలయంవద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, ఎంపీడీవో కే కృష్ణంరాజు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ లిమంగళగిరి సుధారాణి . వైఎస్ఆర్సీపీలి లిమండల పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం వైయస్సార్ సిపిజిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు లివైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ, మాజి జెడ్పిటిసి లిమీసాల వరహాలనాయుడు. పతివాడ రాజరావు స్థానిక ఎంపీటీసీలు వార్డు మెంబర్లు వైసీపి నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

విశాలాంధ్ర -బొబ్బిలి: జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బొబ్బిలి సబ్ జైల్ ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్సీ,నియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ, ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణీరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.మోహన మురళీ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు.తదుపరి స్వీట్లు ఖైదీలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో పేనల్ న్యాయవాది సి హెచ్ ఎల్వి ప్రసన్నకుమార్, సామాజిక కార్యకర్త జి.చంద్రినాయుడు, సూపరిండెంట్ జివిఎస్ పాత్రో పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళులర్పించిన ఎంపీడీఓ రత్నం

విశాలాంధ్ర- మెరక ముడిదాం: మండలంలో కార్యాలయంలో బుధ వారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ పటానికి పూలమాలవేసి స్వచ్ఛభారత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాత్మా అంటే గొప్పవ్యక్తిని స్వపరిపాలన , స్వీయ నియంత్రణ బడుగు బలహీన వర్గాల వారికి ఆశ్రయంగా నిలిచిన వ్యక్తి అని అంతటి మహాత్ముని తాలూకా అక్టోబర్ 2న గాంధీ జయంతిగా జరుపుకోవడం ఎంతోగర్వంగా ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కే ధనంజయ, శివడాక్టర్ ఏఓ వివి రమణమూర్తి, విస్తరణ అధికారి పుష్పారావు ఇన్చార్జ్ ఏపీవో నరేంద్ర కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌కోట వద్ద గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - లక్కవరపుకోట: మండలంలోని పలు ప్రాంతాలలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మల్లీ వీడు గ్రామంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, తహసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఐ కే సన్యాసిరావు ఆధ్వర్యంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీనాథ్ ఎరకయ్య శెట్టి (పెదబాబు) ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లీ వీడు సర్పంచ్ ఆదిరెడ్డి అర్జున, ఎస్ కోట మాజీ ఎంపీటీసీ మల్లా రామకృష్ణ, కే అచ్చారావు, శ్రీనాథ్ భాస్కరరావు, వీఆర్వోలు గణేష్, బల్లంకి రాము, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ సేవలు చిరస్మరణీయం

ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేయబడిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించిన ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్. డిపో మేనేజర్ రమేష్ మాట్లాడుతూ గాంధీజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని గుర్తు చేసుకుంటూ వారి బాటలో అందరూ నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి క్లబ్ యూత్ ఎస్.కోట ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండల కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ యందు గాంధీ జి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన వాసవి క్లబ్ యూత్ సభ్యులు వాసవి క్లబ్ యూత్ ఎస్.కోట అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ గాంధీజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ యూత్ అధ్యక్షులు శివకుమార్ తో పాటు సెక్రటరీ విజయకుమార్ కోశాధికారి సురేష్ కుమార్ రీజనల్ చైర్మన్ శ్రీనివాస్ రీజనల్ సెక్రటరీ హరీష్ కుమార్ క్లబ్ సీనియర్ సభ్యులు రవి కిషోర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-భోగాపురం : జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికంతటికి స్ఫూర్తి దాయకమని తహసీల్దార్ ఎం. సురేష్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అహింసామార్గంలో నడిచి విజయాన్ని సాధించవచ్చని ఆయన నిరూపించారని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాత్ముల జయంతి వేడుకలు

విశాలాంధ్ర -బాడంగి: మండల కేంద్రంలో గల శాఖా గ్రంథాలయంలో గాంధీ మహాత్ముడు, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలు గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్, పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవిబాబు ఆధ్వర్యంలో. బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కండి రమేష్, ఎంపీటీసీ శ్రీనివాసరావు, జడ్పిటిసి పెద్దింటి రామారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాడంగి శాఖ గ్రంథాలయం చేస్తున్న సేవలను కొనియాడి, గ్రంథాలయాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కండి రమేష్, జడ్పిటిసి పెద్దింటి రామారావు, ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, పింద్రంగివలస హెచ్ఎం రవిబాబు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామభద్రపురంలో జయంతి వేడుకలు...

రామభద్రపురం: మండలంలోని, రామభద్రపురం, తారాపురం, కొట్టక్కి, ఆరిక తోట, బుసాయవలస, తదితర గ్రామాలలో మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తారాపురంలో సర్పంచ్ రవణమ్మ, ఎంపీటీసీ ప్రతినిధి చిన్నారావు, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, అలాగేరామభద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మణరావు, మహాత్మా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సారిపల్లిలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలంలోని సారిపల్లి గ్రామంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ గావ్-స్వచ్ఛ భారత్ నినాదంతో గ్రామ ప్రధాన రహదారిలో శ్రీనివాస ట్యుటోరియల్ విద్యార్థులు, గ్రామ పెద్దలు ర్యాలీ చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను గ్రామం తరుపున సత్కరించారు. దీనికి ముందు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయి పైడమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి త్రివేణి, ఉపసర్పంచ్ నడిపేన లక్ష్మణరావు, పెద్దలు బోనుమహంతి ఆదినారాయణ, మజ్జి రామారావు, సారిపల్లి నాగరాజు, సారిపల్లి బాబురావు, సారిపల్లి గురునాధరావు, సారిపల్లి గోపాలమూర్తి పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు కృషిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

పారిశుధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-విజయనగరం: పౌరులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. స్వచ్ఛత హి సేవ ముగింపు కార్యక్రమాన్ని ద్వారపూడి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానం చేశారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మాగాంధీ గ్రామాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఆయన ఆశయాలు మనకు శిరోధార్యమన్నారు. జాతిపిత ఆలోచనలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని 15 రోజులపాటు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిశుభ్రతతో పాటు, గ్రామాల పరిశుభ్రతకు పాటుపడాలని కలెక్టర్ కోరారు. జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రాజా, జిల్లా పరిషత్ సిఈఓ బివి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బి.ఉమాశంకర్, ఎంపిడిఓ చంద్రకళ, ఉప సర్పంచ్ వెన్ను శ్రీనివాసరావు మాట్లాడారు. స్వచ్ఛత హి సేవ ప్రాధాన్యతను, నిర్వహించిన కార్యక్రమాలను, పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. గ్రామ పారిశుధ్య కార్మికులు ఆల్తి ఎర్రయ్య, కోరాడ కృష్ణ, బోను లక్ష్మణలను సన్మానించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ప్రత్యేక అధికారి అరుణకుమారి, తాసిల్దార్ కూర్మనాధరావు, గ్రామ సర్పంచ్ వై.ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: పట్టణంలోని ఆర్య సోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో ది బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155 వ జయంతి లాల్ బహుదూర్ శాస్త్రి 120వ జయంతి సందర్భంగా వెన్నెల పిల్లలు కథ సంపుటి నుండి లాటరీ ద్వారా ఎంపిక చేసిన కథలను 6 తరగతి నుండి 9 తరగతి విద్యార్థులచే కథాపఠణం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పప్పు జోగారావు, ఎం. సాహితి ఎం. కే. బాబు న్యాయనిర్ణేతలుగా వ్యవహ రించారు. ఈ పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆకెళ్ళ వెంకటేశ్వరరావు, నల్ల యోగేశ్వరరావు, సతీష్, శివరామకృష్ణ ,రఘురామకృష్ణ, రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

జిల్లా స్థాయికి ఎంపికైన కౌముది గ్లోబల్ విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్నంలో మహంతి కౌముది గ్లోబల్ పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు ఇందులో అండర్ 17 రన్నింగ్ హేమంత్, అండర్ 17 కబడ్డీ వర్షిని, అండర్ 14 పూజిత ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ సంతోష్, కేవిఎస్ నాయుడు ను అభినందించారు

మాదకద్రవ్యాల మత్తును సంకల్పంతో తరిమికొడదాం

ఎస్సై సన్యాసినాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలో తాళ్లవలస అయినాడ జంక్షన్లో పోలీస్ సంకల్పం కార్యక్రమాన్ని డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు బుధవారం గ్రామ ప్రజలు, విద్యార్థులు యువతలతో కలసి సంకల్ప కార్యక్రమమును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ అన్నది నేడు సమాజం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యని ప్రస్తుతం గ్రామాల్లో సైతం గంజాయి వినియోగం పెరిగిపోయిందని మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు అరెస్టులు చేసే కట్టే ప్రజలకు అవగాహన కల్పించడం తోనే నిర్మూలించవచ్చునని భావించి యువతలో చైతన్యం తీసుకుని వచ్చి వారిని మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ఉండేందుకు వీటి అలవాటు నుండి బయటపడేందుకు సంకల్ప కార్యక్రమం చేపట్టామని కావున విద్యార్థులు యువత ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే డ్రగ్స్ కు బానిసలుగా మారుతారని వారికి విద్యార్థి యువత దశలో ఉన్నప్పుడు గ్రహించలేరని డ్రగ్స్ అలవాటు పడిన యువత వారి అలవాట్లకు సరిపడా డబ్బులు లేక దొంగతనాలకు పాల్పడి నేరస్తులుగా మారతారని కావున వీటికి యువత అలవాటు పడవద్దు అని అన్నారు విద్యార్థులు యువకులు ఒక్కసారి డ్రగ్స్ తో పట్టుబడితే వారికి ఎక్కడా ఉద్యోగాలు రావని అలాగే వారు చదువుల కోసం విదేశాలకు వెళ్లాలంటే వీసా ఇబ్బందులు ఎదుర్కొంటారు కావున యువకులు, విద్యార్థులు చదువుల మీద దృష్టి పెట్టి మంచి ఉద్యోగాల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు ఒకవేళ గంజాయి కేసులో పట్టుబడితే 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నదని కావున విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణం, స్వచ్ఛతలో రామకృష్ణ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం రామకృష్ణ బీచ్ వద్ద కోస్టల్ క్లీన్లీనెస్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, హృషీకేశ్, లాస్యశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సముద్ర తీరంలో ప్లాస్టిక్, పాలధిన్ వ్యర్థాలను తొలగించారు. పర్యావరణము, స్వచ్ఛత కోసం జియో స్వచ్ఛంద సంస్థ ద్వారా రామకృష్ణ చేస్తున్న సేవలను కొనియాడారు. వీరందరూ అతిధుల చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందుకున్నారు. క్రీడలు యువజన మంత్రిత్వ శాఖ, మై భారత్ డైరెక్టర్ సారా జయల్ స్వాక్సీ, యన్.యస్.యస్.రాష్ట్ర యువజన అధికారి సయ్యద్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి జి.మహేశ్వర రావు, విశ్రాంత ఆడిటర్ రామ్ ప్రసాద్, ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాల, అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యన్. యస్.యస్. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పల్లవి, వై.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి పౌరసన్మానం

విశాలాంధ్ర-జామి: మండలంలోని జెడివలస పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న శివకుమారికి గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది అంతా కలిసి బుధవారం పౌరసన్మానం చేసారు. ఆమె బదిలీపై మండలంలోని రామభద్రపురం అగ్రహారం పంచాయతీకి వెళు న్నారు. ఈనేపధ్యంలో ఆమెకు వీడ్కోలు కార్యక్రమాన్ని గ్రామస్థులే నిర్వహించడం విశేషం. ముందుగా గ్రామ సభ నిర్వహించి అనంతరం అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు, గ్రామ పెద్దలు, స్థానిక యువత , సచివాలయ సిబ్బంది అందరూ శివకుమారిని దుశ్శాలువలతో సత్కరించారు. అనంతరం పంచాయతీ అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. గ్రామంలోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం గ్రామానికే తలమానికంగా నిలిచిందన్నారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి, పారిశుధ్య సమస్య లేకుండా చూసారన్నారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, స్థానిక టీడీపీ నేత గొర్లె ఎర్నాయుడు, గ్రామ సర్పంచ్ సిహెచ్. రామునాయుడు, మండల తెలుగుయువత అధ్యక్షుడు రాయవరపు శంకరరావు, సంతోష్, వెంకటస్వామితోపాటు స్థానిక ఎంపిటిసి సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

రామునాయుడు కి ఘనంగా సత్కారం

విశాలాంధ్ర-డెంకాడ: పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా సుమారు 26 సంవత్సరాలు గా విధినిర్వహణ చేసి అదే విదంగా డెంకాడ పోలీస్ స్టేషన్ నందు సుమారు గా ఏడాదిన్నర నుండి విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది బదిలీ పై వెళ్లుచున్న సుంకరి రాము నాయుడు ఎస్సై సన్యాసినాయుడు సిబ్బంది సమక్షంలో సాలువాతో ఘనంగా సత్కరించారు.సుంకరి రామునాయుడు విధి నిర్వహణకు మరియు కోర్ట్ కానిస్టేబుల్ గా అతనికి ఉన్న అపార అనుభవానికి, విజ్ఞానానికి మరియు డెంకాడ పోలీస్ స్టేషన్ నందు అంకిత బావంతో పని చేసి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది వెళ్లుచున్నందున సిబ్బంది సమక్షంలో ఘనంగా సత్కరించారు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో డెంకాడ పోలీస్ స్టేషన్ సహచర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికలు తయారు చేసుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ప్రణాళికలు తయారు చేసుకుని గ్రామా లను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీఓ గిరిబాల వెల్లడించారు. మండలంలోని గొర్లిపేట సర్పంచి పరిశినాయుడు అధ్యక్షతన బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీఓ. మాట్లాడుతూ గ్రామాలలో ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి పనులు నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ బాగుండాలని చెప్పారు. వీధి లైట్లు సక్రమంగా వెలిగేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి, ఎపిఓ, నాయకులు గొర్లి జగన్నాథం, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ: తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు పుట్టినరోజు ఆయన గ్రామమైన అక్కివరం లో నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు కేక్ కటింగ్ చేసి శాలువాలు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు నాలుగు మండలాలకు చెందిన కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇంత పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేసిన కార్యకర్తలకు అభిమానులకు కంది చంద్రశేఖర రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

పుస్తకం పఠనం జ్ఞాన అభివృద్ధి కి మూలం..

ఆశయ రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : పుస్తక పఠనం జ్ఞాన అభివృద్ధికి మూలం అని ఆసియా సంస్థ రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు.. బుధవారం చీపురుపల్లి మండలం అలసంగి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో పుస్తక పఠనం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.. అలాగే మెట్టపల్లి గ్రామంలో గల బాల బడి ఆవరణలో విద్యార్థులకు పుస్తక పఠన పై అవగాహన కల్పించారు. మొబైల్ లైబ్రరీ ప్రారంభించి నేటికీ 4 సంవత్సరాలు పూర్తి అయ్యిందన్నారు..ఈ నాలుగు సంవత్సరాలో 1650 కిలోమీటర్లు 28050 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.. ఈ సంచార లైబ్రరీ పుస్తక పఠన కార్యక్రమంలో భాగంగా 3 లక్షల పుస్తకాలు. ఉచితంగా అందజేయడం జరిగింది అన్నారు.. ఎంతో మందిలో విద్యార్థులో స్ఫూర్తి నింపామన్నారు . అలాగే పుస్తకాలు చదవడం శ్వాస పీల్చటం లాంటిది. శ్వాస ఆడకపోతే ప్రాణం నిలవదు. పుస్తకాలు అంతే అని అన్నారు. ఒక పుస్తకం, ఒక కలం, ఒక ఉపాధ్యాయుడు ఇవి ప్రపంచాన్నే మార్చగలవు. ఆస్తులు, భవనాలు కూలిపోవచ్చు. కాని పుస్తకాలు నశించవు అని తెలిపారు. అశాంతి క్షణాల్లో, నిరాశా నిస్పృహల్లో, ఒంటరితనంలో పుస్తకమే మనకు నిజమైన నేస్తం. ప్రాణ స్నేహితులు కూడా అందుకే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి అని బోధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ . వెంకటరమణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బి.కిశోర్ కుమార్,నవభారత్ యువజన సంఘం అధ్యక్షుడు యు. హరి, బాలబడి టీచర్ క్రిష్ణవేణి విద్యార్థులు యువత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-బాడంగి: మండలం పినపెంకి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మెట్టవలస గ్రామానికి చెందిన వాసు తీవ్రంగా గాయపడ్డాడని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం ఎద్దు వాసు, 23 సంవత్సరాలు అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై పినపెంకి గ్రామం నుండి బొబ్బిలి వైపు వస్తుండగా, ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ వేగంగా నిర్లక్ష్యంగా నడిపి ఎదురుగా వస్తున్న వాసు ను ఢీ కొనడంతో ఆయన కుడి కాలు, కుడి కాలర్ బోను విరిగి గాయాలు పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే వాసును రాజాం కేర్ ఆసుపత్రికి 108 లో తగిలించారు. అంతట క్షతగాత్రుడు చికిత్స పొందుతూ స్పృహ కోల్పోయి నందున అతని తండ్రి వీరయ్య పిర్యాదు మేరకు ఏఎస్ఐ కొండలరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

వాడవాడలా జాతిపితకు ఘన నివాళులు

విశాలాంధ్ర-డెంకాడ: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహానికి డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైస్ ఎంపీపీ పిన్నిటి తమ్మి నాయుడు హాజరైనారు మహాత్మా గాంధీ విగ్రహానికి వీరు ఇరువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సుస్థిరత మరియు పరిశుభ్రత గురించి అవగాహన పెంచడం పరిశుభ్రత మరియు సుస్థిర జీవనం కోసం పాటుపడిన మహాత్మా గాంధీ యొక్క ఆదర్శాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూపారాణి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చని భారతదేశాన్ని రూపొందించడంలో చేతులు కలపాలి

విశాలాంధ్ర-డెంకాడ: గాంధీ జయంతిని పుర స్కరించుకుని బుధవారం భీమిలి బీచ్‌లో ఎం వి జి ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ భారీఎత్తున కోస్టల్ క్లీనప్ డ్రైవ్ నిర్వహించింది. యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "స్వచ్ఛతా హి సేవా" ప్రచారంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడంపై ఈ చొరవ దృష్టి సారించింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. షణ్ముఖరావు నేతృత్వంలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్‌సిసి క్యాడెట్‌ల ప్రత్యేక బృందం చేరింది. కలిసి, పాల్గొనేవారు తీరప్రాంతంలో అవిశ్రాంతంగా పనిచేశారు, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం పర్యావరణ సుస్థిరత పరిశుభ్రత గురించి అవగాహన పెంచడం. పరిశుభ్రత, సుస్థిర జీవనం కోసం పాటుపడిన మహాత్మాగాంధీ ఆదర్శాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో స్థానిక నివాసితులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా ప్రచారం విజయవంతమైంది. ఎన్ఎస్ఎస్ యూనిట్ భవిష్యత్తులో ఇటువంటి ప్రయత్నాలను కొనసాగించాలని యోచిస్తోంది, మరింత మంది కమ్యూనిటీ సభ్యులు స్వచ్ఛమైన, పచ్చని భారతదేశాన్ని రూపొందించడంలో చేతులు కలపాలని పిలుపునిచ్చారు.

వంగరలో గాంధీ జయంతి

వంగర: జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వంగర మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయ ప్రాంగణం లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బుధవారం మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి మాజీ జడ్పిటిసి సభ్యులు మాజీ ఎంపీపీ బొత్స వాసుదేవరావు నాయుడు, రాజాం నియోజక వర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి లు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వారి తో బెవర సాయిరాం నాయుడు, బొత్స విశ్వేశ్వరరావు జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కాంబోతుల రమణ, ప్రతినిధులు, బలగ పోలినాయుడు, బెవర పోలినాయుడు, యువత తదితరులు ఉన్నారు. వీరితోపాటు కొత్తవలస గ్రామంలో జిల్లా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ వద్ద రవికుమార్ జనార్ధన నీలకంఠం మహేష్ గోవింద నాయుడు, రిటైర్మెంట్ టీచరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ర్యాలీ, ప్రతిజ్ఞ గ్రీన్ అంబాసిడర్ లకు సన్మానం

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో బుధ వారం గోపాలవలస గ్రామ పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి గొందాల వెంకట్రావు అధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు మరియు స్వచ్ఛతా హీ సేవా 2024 ముగింపు కార్యమాలలో భాగం గా గాంధీజీ గారి విగ్రహంకి సర్పంచ్ ప్రతినిధి పూలమాల వేశారు. అదేవిధంగా గ్రీన్ అంబాసిడర్ లకు సన్మానాలు చేశారు. ర్యాలీ, ప్రతిజ్ఞ చేసి పరిశుభ్రత గురించి ప్రజల్లో అవగాహన కల్పించి ఇంటి ఇంటి కి డస్ట్ బిన్స్ ఇవ్వడం జరిగింది.కాలువలలో చెత్త వెయ్యకున్న అవగాహన కల్పించి బ్యానర్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి జి.వెంకట్రావు, జీవిన్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, ప్రజలు,యువత అందరూ కలసి పాల్గొన్నారు.

ఎంపిడిఓ రామకృష్ణ ఆధ్వర్యంలో...

తెర్లాం: మండలంలో బుధవారం నందబలగ గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి, స్వచ్ఛతా హీ సేవా 2024 ముగింపు కార్యమాలలో భాగంగా గాంధీజీ చిత్రపటంనకు ఎంపిడిఓ ఎస్. రామకృష్ణ పూలమాల వేసి జయంతి ని కొనియాడారు, గ్రీన్ అంబాసిడర్ లకు సన్మానాలు చేశారు . ర్యాలీ చేసి పరిశుభ్రత గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ , పంచాయతీ కార్యదర్శి, అంగన్ వాడిలు, గ్రామ పెద్దలు, ప్రజలు అందరూ కలసి పాల్గొన్నారు.

గాంధీజీ సిద్ధాంతాలు అనుసరణీయం

నగర పంచాయతీ కమిషనర్ అప్పలరాజు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: భారత జాతిపిత మహాత్మాగాంధీ సిద్ధాంతాలు అనుసరణీయమని నగర పంచాయతీ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, చైర్ పర్సన్ బంగారు సరోజిని అన్నారు. స్థానిక కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కమిషనర్, చైర్ పర్సన్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ ఎంవి రమణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమాభాస్కర్ పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సత్కారం

విశాలాంధ్ర-రాజాం: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని మహాత్ముని విగ్రహానికి కమీషనర్ జె.రామప్పలనాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో పెద్దఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు పారిశుధ్య కార్మికులను ఆయన సత్కరించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇనెస్పెక్టర్ సిహెచ్ ప్రసాద్, మానవత సంస్థ ప్రతినిధులు కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, బివి అచ్యుతకుమార్, టిటివి రమణమూర్తి, గట్టి పాపారావు, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, పిడుగు సూర్యారావు, వాకచర్ల పైడిరాజు తదితరులు, మెప్మా అధికారిణి రత్నం, వివిధ శాఖల సిబ్బంది, సెక్రటరీలు పాల్గొన్నారు.

జాతిపితకి డాక్టర్ తలే రాజేష్ నివాళులు



రాజాం: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటంకి వైసిపి కార్యాలయంలో పూలమాలవేసి నివాళులర్పించిన రాజాం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డా. తలే.రాజేష్.ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ పాలవలస. శ్రీనివాసరావు, రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాల్ నాయుడు, వైస్ ఎంపీపీ యాలాల. వెంకటేష్, జడ్పిటిసి బండి నరసింహులు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు వాకముళ్ళ చిన్నంనాయుడు మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ ముదిలి. జనార్ధన రావు, మాజీ వ్యవసాయ కమిటీ ఛైర్మెన్ కొనారి.అప్పారావు, తదితర్లు పాల్గొన్నారు.

మత రాజకీయాలు చేస్తున్న బిజెపి పాలనపై గాంధీ విగ్రహానికి వినతి

విశాలాంధ్ర- శృంగవరపుకోట: శృంగవరపుకోట నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ గేదెల తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక సుబ్బరామరెడ్డి కల్యాణ మండపం నుండి గాంధీ పార్క్ వరకు ర్యాలీగా వెళ్లి బిజెపి అవలం బిస్తున్న మత తత్వ రాజ కీయాలను వ్యతిరేకిస్తూ మహాత్మాగాంధీకి మెమోరాండం ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ గేదెల తిరుపతి, పదాల మణి బాబు హనుమానలి శెట్టి నానాజీ జామీ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెక్కల సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛత హీ సేవ 2024 నిర్వహించిన కమిషనర్

విశాలాంధ్ర-రాజాం: స్వచ్ఛత హీ సేవ 2024 లో భాగంగా సెప్టెంబరు 17వ తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది,పట్టణంలో ఉన్నటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు తో మున్సిపల్ కమిషనర్ జె. రామప్పలనాయుడు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించిన పారిశుధ్య కార్మికులకు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులకు ఈరోజు అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వారి అధ్యక్షతన మున్సిపల్ ఆఫీసు నందు గాంధీ మహాత్ముని జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జె . రామ అప్పలనాయుడు మాట్లాడుతూ నూటికో కోటికో ఇలాంటి మహానుభావులు జన్మిస్తారని, వారి యొక్క ఆశయాలను అ హింస పద్ధతిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రతను కూడా కలిగి ఉండాలని, మానవసేవే మాధవ సేవ అని, ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సాలువతో సత్కరించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సాలువతో సత్కరించి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాలుపంచుకుని సహాయ సహకారాలు అందించినటువంటి వారికి ఈ సందర్భంగా కమీషనర్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. సదరు కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అందరూ సెక్రటరీలు,మెప్మా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం 5:30 కు ఆఫీస్ కు హాజరై ఆఫీస్ యొక్క పరిసరాలను, ఆఫీసును స్వయంగా మున్సిపల్ కమిషనర్ శుభ్రం చేయడం జరిగింది.

విజయనగరం నగర పాలక సంస్థ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచే నాలుగు లోగోలపై ప్రజాభిప్రాయ సేకరణ

లోగో -1

లోగో-2

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్‌న్యూస్: విజయనగరం నగర పాలక సంస్థ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచే విధంగా లోగో కల్పన చేయాలన్న విజయనగరం నగరపాలక సంస్థ విజ్ఞప్తిని మన్నించి కొంతమంది రూపకర్తలు, ఔత్సాహికులు 4 లోగోలను పంపి యున్నారు. వాటిలో ఒక లోగోను తుది ఎంపికై ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నాం. కావున నగర ప్రజలు 4 లోగోలలో ఒక లోగోను ఎంపిక చేసుకుని, ఫోటోతీసి తమ అభిప్రాయాన్ని వాట్స్అప్ నెంబర్ 9849906486 అనే నెంబర్ కు గాని లేదా commvzm@yahoo.com అనే మెయిల్ అడ్రస్ ద్వారా గాని తమ అభిప్రాయాలను తెలియజేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య ఓ ప్రకటన ద్వారా కోరారు. ఈనెల 6 వ తేదీలోగా మీ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.

లోగో-3

లోగో-4

ఎన్.ఆర్.ఇ జిఎస్ పనులు జరపనున్న స్థలాలను పరిశీలించిన వైసీపి నాయకులు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం మేజర్ పంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం చీపురుపల్లి మేజర్ పంచాయతీ కి మంజూరు చేసిన సిమెంట్ రోడ్డు లు, సిమెంట్ డ్రైనేజి పనులను జరుపుట కోసం అవసరమైన స్థలాలను వైయస్సార్ సిపి నాయకులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు. ఇప్పిలి అనంతం తదితరులు పరిశీలించారు. బుధవారం పట్టణంలోని కొత్త అగ్రహారం, జగన్నాధరాజు కాలనీలో త్వరలో నిర్మాణాలు చేపట్టనున్న సిమెంట్ రోడ్లు సిమెంట్ కాలువలు నిర్మించబోయే స్థలాలను పరిశీలించారు. జిల్లా వైస్సార్ పార్టీ సెక్రటరీ వలిరెడ్డి శ్రీనివాస నాయుడు,జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడరాజారావు తో కలిసి కొత్త అగ్రహారం, జగన్నాధరాజు కాలనీ పెద్దలు, యువకులతో మాట్లాడి సిమెంట్ రోడ్డు లు, సిమెంట్ డ్రైనేజీ పనులు మంజూరు అయ్యాయి అని తెలిపారు. అయితే పనులు చేపట్టడానికి ఇసుక కొరత ఉంది అని ఇసుక లభ్యం అయిన వెంటనే పనులు మొదలు పెడతామని తెలిపారు. తొందరలో పనులు పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, స్కూల్ చైర్మన్ గవిడి సురేష్,సూరు దుర్గారావు, బలగ రమేష్,మహంతి లక్ష్మణ, అలిగి శ్రీను, పాండ్రంకి వాసు, ఒమ్మి రమేష్, ఈశ్వరావు, పెద్ది కృష్ణ ,పండు, కోట్ల లక్ష్మణ, శ్రీనివాసాకుమార్, ప్రభాత్, వెంకీ కొత్త అగ్రహారం యూత్, పెద్దలు పాల్గొన్నారు.